# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# సంగ్రహణాత్మక మదింపు / సమ్మేటివ్ అసెస్‌మెంట్ - II
# డిసెంబర్ - 2012 - మోడల్ పేపర్

సమయం : 2½ గం॥

విద్యార్థి పేరు : .......................

విషయం : పరిసరాల విజ్ఞానం

రోల్ నెంబర్ : .......................

తరగతి : 3వ తరగతి

| విద్యాప్రమాణం | వి.ప్ర- I | వి.ప్ర-II | వి.ప్ర- III | వి.ప్ర-IV | వి.ప్ర- V | వి.ప్ర-VI | వి.ప్ర- VII | సబ్జెక్టు గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|---|
| గ్రేడు | | | | | | | --- | |

(**విద్యాప్రమాణాలు** : I. విషయావగాహన II. బొమ్మలు గీయడం, రంగులు వేయడం III. చేసి చూడడం, చెప్పడం IV. సమాచారనైపుణ్యాలు V. ప్రశ్నించడం VI. ప్రశంస VII. పటనైపుణ్యాలు)

---

I. 1. ఇంటి పై కప్పులు ఎందుకు ఏటవాలుగా ఉంటాయి?

2. శుభ్రమైన ఇల్లే అందమైన ఇల్లు. ఎందువలన?

3. స్టీలు పాత్రలకు, మట్టిపాత్రలకు భేదాలు రాయండి?

4. మీ ప్రాంతంలో బడి లేకుంటే ఏమవుతుంది?

5. ఖాళీలను పూరించండి.

ఎ). అమ్మ, నాన్న, అవ్వ, తాత వారి పూర్వీకుల వివరాలు తెలిపేది ..............................

బి). బొరియలో ఉండే జంతువుకు ఉదాహరణ ..............................................................

సి). ఇసుకలో, నీరు తక్కువ ఉన్న ప్రాంతాలలో పెరిగే మొక్కలు ..................................

డి). వండకుండా తినేది ..................................................................................

II. 6. మీకు నచ్చిన ఇంటి బొమ్మగీసి రంగులు వేయండి.

III. 7. వేడి నీటిలో ఆకులను వేసి కొద్దిసేపటి తర్వాత తీసి చూసినపుడు మీరేమి పరిశీలించారో రాయండి.

IV. 8. కింద ఇచ్చిన వాటిని పట్టికలో సరయిన చోట నమోదు చేయండి.

(బియ్యం, వంకాయ, చేపలు, గుడ్లు, కాకర, మాంసం, బ్రెడ్, కోడికూర, పెరుగు, మామిడి)

| **జంతువుల నుండి లభించేవి** | **మొక్కల నుండి లభించేవి** |
|---|---|
| | |

V.9. మీరు ఏదైనా ఒక కొత్త ఊరికి వెళ్లినపుడు, ఆ ఊరు గురించి తెలుసుకొనుటకు ఎలాంటి ప్రశ్నలు అడుగుతారు?

VI.10. చెట్ల కొమ్మలను, ఆకులను ఎవరయినా విరిస్తే మీకేమనిపిస్తుంది? అప్పుడు మీరేం చేస్తారు?

# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# సంగ్రహణాత్మక మదింపు / సమ్మేటివ్ అసెస్‌మెంట్ - II
# డిసెంబర్ - 2012 - మోడల్ పేపర్

సమయం : 2½ గం॥

విద్యార్థి పేరు : ........................ విషయం : పరిసరాల విజ్ఞానం

రోల్ నెంబర్ : ........................ తరగతి : 4వ తరగతి

| విద్యాప్రమాణం | వి.ప్ర- I | వి.ప్ర-II | వి.ప్ర- III | వి.ప్ర-IV | వి.ప్ర- V | వి.ప్ర-VI | వి.ప్ర- VII | సబ్జెక్టు గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|---|
| గ్రేడు | | | | | | | | |

(**విద్యాప్రమాణాలు** : I. విషయావగాహన II. బొమ్మలు గీయడం, రంగులు వేయడం III. చేసి చూడడం, చెప్పడం IV. సమాచారనైపుణ్యాలు V. ప్రశ్నించడం VI. ప్రశంస VII. పటనైపుణ్యాలు)

---

I. 1. దంతాలు ఎందుకు చెడిపోతాయి? దంతాల ఆరోగ్యానికి ఏం చేయాలి?

2. ఇంటి నిర్మాణంలోని వివిధ దశలేవి?

3. జంతువులు గుంపులుగా ఎందుకు తిరుగుతాయి?

4. గౌతమ బుద్ధుని బోధనలేవి?

5. ఖాళీలను పూరించండి.

ఎ). పీల్చే గాలిలో ఎక్కువగా ఉండేది ..........................................................................

బి). స్పర్శ ద్వారా అక్షరాలను గుర్తించి చదివే విధానంలోని లిపి ..................................

సి). దక్షిణ భారతదేశంలో ప్రాచుర్యం పొందిన సంగీతం .............................................

డి). భారతదేశ అత్యున్నత న్యాయస్థానం ......................................................................

II. 6. ప్రధాన వేరు వ్యవస్థ, గుబురు వేరు వ్యవస్థల బొమ్మలు గీయండి.

III. 7. ఆహార పదార్థాలలో పిండి పదార్థం ఉందో, లేదో తెలుసుకొనుటకు మీ తరగతిలో నిర్వహించిన ప్రయోగంలో ఏఏ పదార్థాలను ఉపయోగించారు? పరిశీలించిన అంశాలేవి?

IV.8. 2001 జనాభా లెక్కల ప్రకారం ఇచ్చిన గ్రాఫును పరిశీలించి కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.




i) అధిక జనాభా కలిగిన దేశమేది?

ii) అతి తక్కువ జనాభా కలిగిన దేశమేది?

iii) 2001 సంవత్సరపు భారతదేశ జనాభా ఎంత?

iv) 100 నుండి 200 మిలియన్ల వరకు జనాభా ఉన్న దేశాలెన్ని?

V.9. మీ పరిసరాలలో పెరిగే ఒక మొక్క గురించి తెలుసుకొనుటకు ఏఏ ప్రశ్నలు అడుగుతారు?

VI.10. మీకు తెలిసిన లేదా మీరు చూసిన చారిత్రక కట్టడం ప్రత్యేకతను వివరించండి.

VII.11. భారతదేశ పటంలో కింది వాటిని గుర్తించండి.



i). హైదరాబాద్ ii). ఢిల్లీ

iii). బంగాళాఖాతం iv). హిమాలయ పర్వతాలు

# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# సంగ్రహణాత్మక మదింపు / సమ్మేటివ్ అసెస్‌మెంట్ - II
# డిసెంబర్ - 2012 - మోడల్ పేపర్

సమయం : 2½ గం॥

విద్యార్థి పేరు : ......................  
రోల్ నెంబర్ : ......................

విషయం : పరిసరాల విజ్ఞానం  
తరగతి : 5వ తరగతి

| విద్యాప్రమాణం | వి.ప్ర- I | వి.ప్ర-II | వి.ప్ర- III | వి.ప్ర-IV | వి.ప్ర- V | వి.ప్ర-VI | వి.ప్ర- VII | సబ్జెక్టు గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|---|
| గ్రేడు | | | | | | | | |

(**విద్యాప్రమాణాలు :** I. విషయావగాహన II. బొమ్మలు గీయడం, రంగులు వేయడం III. చేసి చూడడం, చెప్పడం IV. సమాచారనైపుణ్యాలు V. ప్రశ్నించడం VI. ప్రశంస VII. పటనైపుణ్యాలు)

---

I. 1. పశువుల వలన ఉపయోగాలేవి?

2. వివిధ రకాల ఇండ్లు ఏవి?

3. గణతంత్ర దినోత్సవం ఎప్పుడు, ఎందుకు జరుపుకుంటారు?

4. ఋతుపవన ప్రాంతాల్లో ఎక్కువ మంది ప్రజలు ఎందుకు నివసిస్తారు?

5. ఖాళీలను పూరించండి.

ఎ). ప్రజాసంస్థల నుండి సమాచారాన్ని పొందే హక్కు ..............................................

బి). సూర్యుడు, చంద్రుడు, భూమి వరుసగా ఒకే సరళ రేఖపై వస్తే ఏర్పడే గ్రహణం ..............................................

సి). కాండం, వేర్లు, ఆకుల ద్వారా కొత్త మొక్కలు ఏర్పడే విధానం ..............................

డి). రక్తం ఎరుపు రంగులో ఉండడానికి కారణం ..............................................

II. 6. మొక్క బొమ్మ గీసి భాగాలు గుర్తించి వివరించండి.

III. 7. మీ ఇంటిలో లేదా పాఠశాలలో పండ్ల రసాల తయారీ సమయంలో మీరు గమనించిన అంశాలను రాయండి.

IV.8. మీ ప్రాంతంలో ఏ ఏ ధాన్యాలు, ఏ విధంగా నిల్వ చేస్తున్నారో అనే అంశానికి సంబంధించి సేకరించిన సమాచారం ద్వారా మీరేమి గ్రహించారు.

V.9. ఐక్యరాజ్యసమితి గురించి తెలుసుకొనుటకు మీరు ఏ, ఏ ప్రశ్నలు అడుగుతారు?

VI.10. ఆటలు ఆడేటప్పుడు ఎలా ప్రవర్తిస్తే బాగుంటుందని మీరు అనుకుంటున్నారు?

VII.11. ప్రపంచపటంలో కింది వాటిని గుర్తించండి.



ఎ). భూమధ్యరేఖా ప్రాంతం

బి). టండ్రాప్రాంతం

సి). మధ్యధరా ప్రాంతం

డి). ఉష్ణమండల ఎడారి ప్రాంతం

# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# పరిసరాల విజ్ఞానం
# జవాబు పత్రాల మూల్యాంకనం - గ్రేడింగ్

జవాబు పత్రాలను ఉపాధ్యాయులు 5 Point Scale ప్రకారం మూల్యాంకనం చేయాలి. ఉపాధ్యాయులు ప్రతి విద్యా ప్రమాణంలోని ప్రశ్నలకు A+ / A/B+/B/C గ్రేడులను ఇవ్వాల్సి ఉంటుంది. వివిధ గ్రేడుల విలువలను (గ్రేడ్ Points) ను కింది విధంగా మనం గుర్తుంచుకోవాలి.

**పట్టిక - 1 :**

| గ్రేడు | గ్రేడు వ్యాప్తి (నుండి - వరకు) | గ్రేడ్ వివరములు | గ్రేడ్ పాయింట్లు |
|---|---|---|---|
| "C" గ్రేడు | 0 నుండి 0.5 వరకు | Need Help | 0 |
| "B" గ్రేడు | 0.6 నుండి 1.5 వరకు | Fair | 1 |
| "B+" గ్రేడు | 1.6 నుండి 2.5 వరకు | Good | 2 |
| "A" గ్రేడు | 2.6 నుండి 3.5 వరకు | Excellent | 3 |
| "A+" గ్రేడు | 3.6 నుండి 4.0 వరకు | Out Standing | 4 |

జవాబులకు పై గ్రేడులను ఇవ్వాలి. అనంతరం గ్రేడుల పాయింట్లను వాటికి ఆపాదించాలి. వాటి మొత్తాన్ని ప్రశ్నల సంఖ్యచే భాగించాలి. ఫలితాన్ని బట్టి ఆ విద్యాప్రమాణంలో A+/A/B+/B/C గ్రేడును నిర్ధారించాలి. కొన్ని ఉదాహరణలను ఇప్పుడు చూద్దాం.

**ఉదాహరణ : 1. విద్యాప్రమాణం గ్రేడు నిర్ణయం :** ఒక విద్యాప్రమాణంలో 5 ప్రశ్నలు ఇచ్చినపుడు వాటికి వచ్చిన గ్రేడు A+, B, B+, C, C గా గుర్తించబడ్డాయి. అప్పుడు విద్యాప్రమాణానికి గ్రేడును కింది విధంగా ఇవ్వాలి.

| ప్రశ్న సంఖ్య | గుర్తించిన గ్రేడు | విలువ (పాయింట్లలో) |
|---|---|---|
| 1 | A+ | 4 |
| 2 | B | 1 |
| 3 | B+ | 2 |
| 4 | C | 0 |
| 5 | C | 0 |
| మొత్తం పాయింట్లు | | 7 |

విద్యాప్రమాణం గ్రేడు = $\frac{\text{మొత్తం పాయింట్లు}}{\text{విద్యాప్రమాణంలోని ప్రశ్నల సంఖ్య}}$ = $\frac{7}{5}$ = 1.4 (''బి'' గ్రేడు - (పట్టిక-1 ఆధారంగా)

**గమనిక - :** ఒకే ప్రశ్న కింద 4 అంశాలను ఇచ్చినచో (ఉదా: మాదిరి ప్రశ్నపత్రంలో I (5), II, III, IV, V, VI, VII) ఆ నాల్గింటిని కలిపి ఒకే ప్రశ్నగా భావించి A+/A/B+/B/C గ్రేడును నిర్ధారించాలి. (ఉదా॥కు 4 బాగా రాస్తే A+,3 రాస్తే A, 2 రాస్తే B+, 1 రాస్తే B, ఏమీ రాయకుంటే C).

**<u>ఉదాహరణ - 2 సబ్జెక్టు గ్రేడు నిర్ణయం :</u>**

ఒక సబ్జెక్టులో 6 విద్యాప్రమాణాలు ఉన్నపుడు ఒక విద్యార్థికి వరుసగా B, B+, A, A+, C, C, గ్రేడులు వచ్చినపుడు సబ్జెక్టు గ్రేడు కింది విధంగా నిర్ణయించాలి.

| విద్యాప్రమాణాల సంఖ్య | గుర్తించిన గ్రేడు | విలువ (పాయింట్లలో) |
|---|---|---|
| 1 | B | 1 |
| 2 | B+ | 2 |
| 3 | A | 3 |
| 4 | A+ | 4 |
| 5 | C | 0 |
| 6 | C | 0 |
| 7 | C | 0 |
| మొత్తం పాయింట్లు | | 10 |

సబ్జెక్టు గ్రేడు = $\frac{\text{మొత్తం పాయింట్లు}}{\text{విద్యాప్రమాణాల సంఖ్య}} = \frac{10}{7} = 1.43 = B$ గ్రేడు (పట్టిక-1 ఆధారంగా)

**ఉదాహరణ 3 : విద్యార్థి గ్రేడు నిర్ణయం :**

ఒక విద్యార్థికి అన్ని సబ్జెక్టులలో వచ్చిన గ్రేడుల ఆధారంగా వాటి పాయింట్ల మొత్తాన్ని సబ్జెక్టుల సంఖ్య చేత భాగిస్తే ఆ విద్యార్థి గ్రేడు వస్తుంది.

**ఉదాహరణ : 4 తరగతి గ్రేడు నిర్ణయం :**

ఒక తరగతిలోని విద్యార్థులందరి గ్రేడుల ఆధారంగా వాటి పాయింట్ల మొత్తాన్ని విద్యార్థులు సంఖ్య చేత భాగిస్తే ఆ తరగతి గ్రేడు వస్తుంది.

**ఉదాహరణ : 5 పాఠశాల గ్రేడు నిర్ణయం :**

ఒక పాఠశాలలోని తరగతివారీ గ్రేడుల ఆధారంగా వాటి పాయింట్ల మొత్తాన్ని తరగతుల సంఖ్యచేత భాగిస్తే పాఠశాల గ్రేడు వస్తుంది.

## పరిసరాల విజ్ఞానము - మదింపు పత్రం తయారీకి సూచనలు

- డిశంబరు రెండవ వారము వరకు సిలబస్‌ను తీసుకోవడం జరిగింది.
- విషయావగాహనలో ఐదు ప్రశ్నలు ఇవ్వబడినవి. ఐదవ ప్రశ్నలో నాలుగు ఖాళీలు ఇవ్వబడ్డాయి. ఈ నాలుగు ఖాళీలను కలిపి ఒకే ప్రశ్నగా భావించి గ్రేడు ఇవ్వాలి.
- బొమ్మలు గీయడం అంశానికి సంబంధించి రెండు ప్రశ్నలు కూడా ఇవ్వవచ్చును.
- సమాచార నైపుణ్యాలకు సంబంధించి పాఠ్య పుస్తకంలో ఇచ్చిన పట్టికలలోని అంశాలు ఇవ్వబడ్డాయి.

- విద్యార్థులు సమాచారం సేకరించి నమోదు, విశ్లేషణ చేసినట్లయితే వాటి ఆధారంగా ఈ ప్రశ్నకు జవాబు రాయవలసి ఉంటుంది. సమాచార నైపుణ్యానికి సంబంధించి పాఠ్యపుస్తకంలోని పట్టికల నిర్వహణ, విద్యార్థులు దీని ద్వారా పొందిన అవగాహనను పరీక్షించడానికే ఈ ప్రశ్న ఇవ్వబడినది.
- ప్రశంస, ప్రశ్నించడం లకు సంబంధించి నాలుగు లేదా అంతకంటే ఎక్కువ వాక్యాలు రాసేటట్లు చూడాలి.
- పాఠశాలలో / తరగతిలో ప్రయోగం నిర్వహించారో, లేదో తెలుసుకొనుటకు "చేసి చూడండి. చెప్పండి" అనే అంశాన్ని ఇవ్వడం జరిగింది. ప్రయోగంలో వాడిన పరికరాలు, ప్రయోగ నిర్వహణ విధానం, ప్రయోగ ఫలితాలు, పరిశీలనాంశాలను తెలుసుకునేట్లుగా ప్రశ్నలు ఇవ్వబడ్డాయి.
- 3వ తరగతిలో పటనైపుణ్యాలకు చెందిన పాఠ్యాంశం చివరన ఉన్నందున ఆ విద్యాప్రమాణం కింద ప్రశ్నలు ఇవ్వలేదు.

## భారత్వ పట్టిక - 3వ తరగతి

| విద్యాప్రమాణం/యూనిట్ | విషయావగాహన | బొమ్మలు గీయడం | చేసి చూడడం, చెప్పడం | సంచార నైపుణ్యాలు | ప్రశ్నించడం | ప్రశంస | పటనైపుణ్యాలు | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|
| | I | II | III | IV | V | VI | VII | |
| కుటుంబం | 1i | - | - | - | - | - | - | 1 |
| ఎవరేం పనిచేస్తారు | - | - | - | - | - | - | - | - |
| ఆడుకుందాం | - | - | - | - | - | - | - | - |
| జంతువులు - వాటి నివాసాలు | 1ii | - | - | - | - | - | - | - |
| మన చుట్టూ ఉన్న మొక్కలు | 1iii | - | - | - | - | 1 | - | 1 |
| ఆకులతో అనుబంధం | 1v | - | 1 | - | - | - | - | 1 |
| ఏమేమి మనం తింటాం | 1iv | - | - | 1 | - | - | - | 1 |
| ఆహారపు అలవాట్లు | - | - | - | - | - | - | - | - |
| మన గ్రామం | 1 | - | - | | 1 | - | - | 2 |
| రకరకాల ఇళ్లు | 1 | 1 | - | - | - | - | - | 2 |
| శుభ్రమైన ఇళ్లే అందమైన ఇల్లు | 1 | - | - | - | - | - | - | 1 |
| మట్టిలో చేసిన పదార్థాలు | 1 | - | - | - | - | - | - | 1 |
| **మొత్తం** | **5** | **1** | **1** | **1** | **1** | **1** | **-** | **10** |

➢ **ఖాళీలకు సంబంధించిన ప్రశ్నలను కుటుంబం పాఠ్యాంశంలోని మొత్తంలో చూపించడం జరిగింది.**

## భారత్వ పట్టిక - 4వ తరగతి

| విద్యాప్రమాణం/యూనిట్ | విషయావగాహన | బొమ్మలు గీయడం | చేసి చూడడం, చెప్పడం | సంచార నైపుణ్యాలు | ప్రశ్నించడం | ప్రశంస | పటనైపుణ్యాలు | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|
| | I | II | III | IV | V | VI | VII | |
| మానవ శరీరం ఆరోగ్యం - పరిశుభ్రత | 1 | - | - | - | - | - | - | 1 |
| నాకుటుంబం | - | - | - | - | - | - | - | - |
| పని - ఆట | - | - | - | - | - | - | - | - |
| మొక్కలు మరియు జంతువులు | 1 | 1 | - | - | 1 | - | - | 3 |
| మన ఆహారం | 1 | - | 1 | - | - | - | - | 2 |
| మన నివాసం | 1 | - | - | - | - | - | - | 1 |
| మన దేశం | - | - | - | 1 | - | - | 1 | 2 |
| మన ప్రభుత్వం | - | - | - | - | - | - | - | - |
| భారతదేశ చరిత్ర సంస్కృతి | 1 | - | - | - | - | 1 | - | 2 |
| మొత్తం | 5 | 1 | 1 | 1 | 1 | 1 | 1 | 11 |

➢ **ఖాళీలకు సంబంధించిన ప్రశ్నలను మానవ శరీరం, ఆరోగ్యం పరిశుభ్రత పాఠ్యాంశంలోని మొత్తంలో చూపించడం జరిగింది.**

## భారత్వ పట్టిక - 5వ తరగతి

| విద్యాప్రమాణం/యూనిట్ | విషయావగాహన | బొమ్మలు గీయడం | చేసి చూడడం, చెప్పడం | సంచార నైపుణ్యాలు | ప్రశ్నించడం | ప్రశంస | పటనైపుణ్యాలు | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|
| | I | II | III | IV | V | VI | VII | |
| మానవ శరీరం ఆరోగ్యం - పరిశుభ్రత | 1 | - | - | - | - | - | - | 1 |
| నాకుటుంబం | - | - | - | - | - | - | - | - |
| పని - ఆట | - | - | - | - | - | 1 | - | 1 |
| మొక్కలు మరియు జంతువులు | - | 1 | - | - | - | - | - | 1 |
| మన ఆహారం | 1 | - | 1 | 1 | - | - | - | 3 |
| మన నివాసం | 1 | - | - | - | - | - | - | 1 |
| మన ప్రయాణం | - | - | - | - | - | - | - | - |
| మన భూమి | - | - | - | - | - | - | - | - |
| ప్రపంచ శీతోష్ణస్థితి | 1 | - | - | - | - | - | 1 | 2 |
| మన ప్రభుత్వం | 1 | - | - | - | 1 | - | - | 2 |
| మొత్తం | 5 | 1 | 1 | 1 | 1 | 1 | 1 | 11 |

➢ **ఖాళీలకు సంబంధించిన ప్రశ్నలను మానవ శరీరం, ఆరోగ్యం పరిశుభ్రత పాఠ్యాంశంలోని మొత్తంలో చూపించడం జరిగింది.**